# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 27-11-2018.**

## జాతీయ స్థాయి "సీ-స్విమ్మింగ్" పోటీలలో బంగారు పతకం సాధించి ప్రతిభ చూపిన పోలీస్ స్విమ్మర్ తులసీ చైతన్యను అభినందించిన పోలీస్ కమీషనర్‌గారు

ది.25.11.18న మహారాష్ట్ర, నివితీ బీచ్‌లో జరిగిన జాతియ స్థాయి సీ స్విమ్మింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని బంగారు పతకం మరియు నగదును సాధించి జాతీయ స్థాయిలలో విజయం సాధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు విజయవాడ పోలీస్ శాఖ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింప చేసేలా గుర్తింపు తెచ్చిన విజయవాడ హెడ్‌కానిస్టేబుల్ శ్రీ మోతుకూరి తులసీ చైతన్య (హెచ్.సి. నెం.2410)ను మరియు విజయం సాధించడంలో తోడ్పాటును అందించి ప్రోత్సహించిన అతని కుటుంబ సభ్యులను నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారాకా తిరుమలరావు ఐపిఎస్ గారు పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ది.27.11.2018న అభినందించడం జరిగింది.

మహారాష్ట్ర, నివితీ బీచ్‌లో జరిగిన జాతీయ స్థాయి **5 కిలోమీటర్ల స్విమ్మింగ్ విభాగం** పోటీల్లో పాల్గొన్న శ్రీ తులసీ చైతన్య కృషి, దీక్ష మరియు పట్టుదలతో తనదైన శైలిలో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించడం జరిగింది. తులసీ చైతన్న గతంలో కూడా జాతీయ మరియు అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని పతకారు సాధించడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ సిటీ స్పెషల్ బ్రాంచ్ నందు హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ రామకృష్ణారావు కుమారుడు తులసీ చైతన్య 2012 సం॥లో విజయవాడ పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరడం జరిగింది. మొదటి నుండి స్విమింగ్ పట్ల ఆసక్తి ఉన్న చైతన్య సిమ్మింగ్‌లో తన ప్రతిభను ప్రదర్శించి విజయాలు సాధించడం ద్వారా పలువురు పోలీసు ఉన్నతాధికారుల ప్రసంశలు అందుకున్నాడు.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ శాఖతో పాటు రాష్ట్ర పోలీస్ శాఖ గౌరవ ప్రతిష్టలు ఇనుమడింప చేసేలా స్విమింగ్ పోటీల్లో పతకాలు సాధించినందుకు ఈ సందర్భంగా చైతన్యను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు అభినందించి, ముమ్ముందు ఇదేస్ఫూర్తిని ప్రదర్శించి స్విమ్మింగ్ పోటీల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి మరియు విజయవాడ నగరానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్-2 డిసిపి శ్రీ వెంకట అప్పలనాయుడు ఐపిఎస్, క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

--xx--